మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 30.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 205 ‖ వెల (Price) రూ.6.50


**తదియ**

శనివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-51. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 9-44 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: ఆశ్లేష తెల్లవారుజామున 5-42 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-19 నుంచి రాత్రి 7-06 వరకు. రాహుకాలం: ఉదయం 9-32 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-46 నుంచి ఉదయం 7-30 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-55 నుంచి తెల్లవారుజామున 5-42 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-51 గంటలకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## అయోధ్య బాలరాముడి ఎంపిక పూర్తి



3 విగ్రహాల నుంచి ఒకటి ఖరారు చేసిన ట్రస్ట్ › 5

## ఎన్‌ఐఏ ఎస్పీగా విష్ణు వారియర్



› 8



**రేపటి సంచికతో..**

ఆదివారం అనుబంధం 'బతుకమ్మ' స్థానంలో..
తిథి, వార, నక్షత్రాలతో కూడిన
**నమస్తే తెలంగాణ క్యాలెండర్-2024 ఉచితంగా అందుకోండి.**

## దివ్యాంగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్

- కేంద్ర ఉద్యోగులకు సర్కారు తీపి కబురు
- 2016 జూన్ 30 నుంచి వర్తింపు
- లోక్‌సభ ఎన్నికల ముంగిట నిర్ణయం

› 5






శుక్రవారం మేడిగడ్డ బరాజ్ పైభాగాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే వివేక్ తదితరులు

## తుమ్మిడిహట్టి కట్టి తీరుతం

- రీడిజైన్‌తో పాతచోటే బరాజ్ నిర్మిస్తాం
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కొనసాగిస్తాం
- మేడిగడ్డపై న్యాయవిచారణ జరిపిస్తాం
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతాం
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- నలుగురు మంత్రులతో మేడిగడ్డ పరిశీలన
- బరాజ్ స్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

› 2

**కాళేశ్వరం కరెక్టే..**

# కాంగ్రెస్‌వి కట్టుకథలే

## మంత్రుల పర్యటనతో ప్రాజెక్టుపై ఆరోపణలన్నీ డొల్లేనని తేటతెల్లం

- ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి..హంబక్
- 93 వేల కోట్లే ఖర్చయిందన్న మంత్రులు
- రాహుల్, రేవంత్.. అవినీతి ఎక్కడో చెప్తరా?
- 98 వేల ఎకరాల కొత్త ఆయకట్టు పెంపు
- 17 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- పీపీటీలో నిజాలు చెప్పిన మంత్రులకు థ్యాంక్స్
- ఇన్నాళ్లూ ఎకరాకూ నీళ్లివ్వలేదని ఎట్లా అన్నరు?
- మేడిగడ్డ ఘటనపై విచారణను కోరిందే మేము
- ఎంక్వయిరీకి ముందే అవినీతి అని తీర్పులిస్తరా?
- కాంగ్రెస్‌కు కడియం శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలన్నీ శుద్ధ అబద్ధాలని స్వయంగా ఆ పార్టీ ప్రభుత్వంలోని మంత్రుల బృందమే ఒప్పుకొన్నదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ఐదుగురు మంత్రుల బృందం మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి కాళేశ్వరం సాక్షిగా ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించారని చెప్పారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. శుక్ర



వారం ఆయన బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్వేతపత్రాల విడుదల, జ్యుడీషియల్ విచారణ, ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి అనేక బహిరంగసభల్లో చేసిన ఆరోపణలన్నీ హంబక్ › 2వ పేజీలో

### కాళేశ్వరం రీడిజైన్ సబబే

- ప్రాజెక్టుతో 17 లక్షల ఎకరాల స్థిరీకరణ
- 98 వేల ఎకరాల ఆయకట్టును సృష్టించాం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఈఎన్‌సీ

› 2



సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాల కోసం పోటీపడుతున్న ప్రజలు

## గ్యారెంటీ దరఖాస్తులు

# ట్రంకు పెట్టెల్లోకి

### వార్డుకో బాక్స్.. కొనుగోలుకు మున్సిపల్ శాఖ ఆదేశం



హైదరాబాద్‌లో అభయహస్తం దరఖాస్తులను కొబ్బరితాడుతో కట్టి తీసుకెళ్తున్న దృశ్యం

- దరఖాస్తుల స్వీకరణ తర్వాత చర్యలేమిటి?
- అధికార యంత్రాంగంలో కరువైన స్పష్టత
- పథకాల అమలుపై అర్హుల్లో అనేక సందేహాలు
- ప్రజాపాలనలో దరఖాస్తుల కోసం బారులు
- రాష్ట్రవ్యాప్తంగా అప్లికేషన్ పత్రాల కొరత
- భారీ క్యూలైన్లతో పలు చోట్ల తొక్కిసలాట
- మెదక్ జిల్లాలో గుండెపోటుతో వ్యక్తి మృతి
- శుక్రవారం ఒక్కరోజే 8 లక్షల దరఖాస్తుల రాక

› 3


